మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 24.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 179 ‖ వెల (Price) రూ.8.00 | త్రయోదశి

ఆదివారం, సూర్యోదయం: 6-43, సూర్యాస్తమయం: 5-48. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి తెల్లవారుజామున 5-55 వరకు. నక్షత్రం: కృత్తిక రాత్రి 9-20 వరకు. వర్జ్యం: ఉదయం 9-19 నుంచి ఉదయం 10-56 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-24 నుంచి సాయంత్రం 5-47 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-18 నుంచి సాయంత్రం 5-02 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-55 నుంచి రాత్రి 8-31 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

వీరేందర్‌సింగ్ పద్మశ్రీ వాపస్

డెఫ్‌లింపిక్స్ రెజ్లర్ నిర్ణయం

పునియా బాటలో వీరేందర్

మహిళా రెజ్లర్లకు మద్దతుగా అధ్యక్ష ఎన్నికపై రెజ్లర్ల నిరసన ›12

డాటా సైన్స్ డిగ్రీలో ఐఐటీహెచ్‌కు ప్రథమ స్థానం

ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ గువాహాటి

ఇమాజినల్ లర్నింగ్స్ వెల్లడి ›10

• ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

శీతాకాల పర్యటన ముగించుకొని ఢిల్లీ వెళ్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదివారం హకీంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలుకుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి సీతక్క తదితరులు

98% సర్కారు బకాయిలే

సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ కరెంటు బకాయిలపై సీఎం తప్పుడు లెక్క

97.8% నీటి పారుదల ప్రభుత్వ కార్యాలయాలవే

సిద్దిపేట సర్కిల్‌లో బకాయి రూ.1984.31 కోట్లు

నీటి పారుదల శాఖ బకాయిలే రూ.1019 కోట్లు

హెచ్‌టీ ప్రభుత్వ సర్వీసులవి రూ.919 కోట్లు

గృహ వినియోగదారులవి 0.35శాతం మాత్రమే

సిద్దిపేట, గజ్వేల్ ప్రజలను అవమానించిన సీఎం

అసెంబ్లీ సాక్షిగా రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): ఇటీవల అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్తు బకాయిలపై చేసిన ఆరోపణలు అవాస్తమని తేలింది. ఆ రోజు సీఎం మాట్లాడుతూ.. 'విద్యుత్తు సరఫరాలో, బిల్లుల వసూలులో ఎమ్మెల్యే హరీశ్‌రావు బాధ్యత వహిస్తున్న సిద్దిపేటలో 61.37 శాతం, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో 50.29 శాతం, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ చెప్తున్న.. హైదరాబాద్ సౌత్ నుంచి 43 శాతం ట్రాన్స్‌మిషన్ నష్టాలున్నాయి. ఈ రాష్ట్రంలో అత్యధికంగా విద్యుత్తు వినియోగించటంలో, బిల్లులు ఎగవేయటంలో మొదటి స్థానంలో సిద్దిపేట ఉన్నది. రెండో స్థానంలో గజ్వేల్, మూడో స్థానంలో హైదరాబాద్ సౌత్ ఉన్నది. ఈరోజు మొత్తం ›3వ పేజీలో

దేశంలో ఒక్కరోజే 752 మందికి కరోనా

వైరస్‌తో నలుగురి మృతి

కేరళలో 2 వేలు దాటిన కరోనా క్రియాశీలక కేసులు

దేశవ్యాప్తంగా ప్రస్తుతం 3,240 మందికి పాజిటివ్

తెలంగాణలో శనివారం 12 కేసుల నమోదు

రాష్ట్రంలో ప్రస్తుతం 38 యాక్టివ్ కేసులు ›7

దేశంలో మళ్లీ కరోనా ముప్పు ముంచుకొస్తున్నది. శనివారం దేశవ్యాప్తంగా 752 కొత్త కేసులు నమోదు కాగా, నలుగురు మృత్యువాతపడ్డారు. ప్రస్తుతం దేశంలో 3,420 యాక్టివ్ కేసులుండగా, కేరళలో ఈ తరహా కేసుల సంఖ్య 2 వేలు దాటింది. తెలంగాణలోనూ మహమ్మారి వ్యాపిస్తున్నది. ఒక్కరోజే 12 కేసులు నమోదుకావడం కలవరపెడుతున్నది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

›2

కొడంగల్ మళ్లీ పాలమూరులోకి!

సీఎం ఆదేశాలతో మండలాల విభజనపై అధికారుల కసరత్తు

• వైభవంగా ముక్కోటి ఏకాదశి



రాష్ట్ర వ్యాప్తంగా శనివారం అన్ని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా భద్రాచలం ఆలయం వద్ద ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిస్తున్న శ్రీసీతారామచంద్రస్వామి

ఐటీ కడితే రేషన్ కట్!

3.5 ఎకరాలకు మించి భూమి ఉంటే అనర్హత?

రేషన్‌కార్డుకు ఆధార్, పాన్‌కార్డు లింక్

రైతుబంధుతో రేషన్ దరఖాస్తుల క్రాస్‌చెక్

ఈ నెల 27న విధి విధానాలు విడుదల

మీ సేవలోనే దరఖాస్తుల వడపోత!

ఫార్మాట్‌లో లేకుంటే అక్కడే తిరస్కరణ

రేషన్ దరఖాస్తులపై సివిల్‌సప్లై కసరత్తు

నిబంధనలపై ఎన్ఐసీకి అధికారుల లేఖ

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి పౌరసరఫరాల శాఖ కసరత్తు మొదలుపెట్టింది. గతంలో మాదిరిగానే మీసేవ ద్వారానే దరఖాస్తు తీసుకోవాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. దీనికి సంబంధించి దరఖాస్తు విధానం, నిబంధనలపై సాఫ్ట్‌వేర్‌లో కీలక మార్పులు చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇందులో భాగంగా మీసేవ సాఫ్ట్‌వేర్‌ను పర్యవేక్షిస్తున్న నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ (ఎన్ఐసీ)కు పౌరసరఫరాల శాఖ లేఖ రాసినట్టు తెలిసింది. దరఖాస్తులను మీసేవలోనే వడపోసే విధంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయనున్నట్టు సమాచారం. దరఖాస్తుదారు ఆధార్, పాన్‌కార్డును లింక్ చేసి ›3వ పేజీలో

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో నష్టపోతున్న తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లాకేంద్రంలో ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ

ఆటో డ్రైవర్లకు చేదు అనుభవం

బొకేలతో వచ్చి, అవమానంతో వెనక్కి

సీఎంను కలవనీయని పోలీసులు

ఇది గిగ్ వర్కర్ల సమావేశమే అంటూ

బారికేడ్ల నుంచి బయటికి గెంటివేత

జర్నలిస్టులపైనా అత్యుత్సాహం

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డికి తమ సమస్యలు చెప్పుకుందామని, ఆయనను కలిసి పూలబొకే ఇద్దామని వెళ్లిన ఆటోడ్రైవర్లకు చేదు అనుభవం ఎదురైంది. శనివారంనాటి గిగ్స్ వర్కర్స్ సమావేశంలో వారికి సీఎం శుభవార్త చెప్పబోతున్నారని ఉదయం నుంచే వార్తలు వ్యాపించాయి. దీంతో వారంతా బొకేలతో ›3వ పేజీలో

గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్లకు 5 లక్షల ప్రమాద బీమా

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం

క్యాబ్ డ్రైవర్ల కోసం టీహబ్ ద్వారా ప్రత్యేక యాప్

అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత ›3

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

నేడు బీఆర్ఎస్ 'స్వేదపత్రం'

గణాంకాలతో సహా తెలంగాణ వాస్తవ ముఖచిత్రం

తెలంగాణ భవన్ వేదికగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

ఏకాదశి, పీవీ వర్ధంతి నేపథ్యంలో నేటికి వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ తన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో ప్రగతి ప్రస్థానాన్ని 'స్వేదపత్రం' పేరుతో ఆదివారం విడుదల చేయనున్నది. నిజానికి ఈ కార్యక్రమాన్ని శనివారమే నిర్వహిద్దామనుకున్నా, వైకుంఠ ఏకాదశి కావడం, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు దేవాలయ దర్శనాలకు వెళ్లడం, మాజీ ప్రధాని పీవీ వర్ధంతి తదితర కారణాల వల్ల ఆదివారానికి వాయిదా వేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. 'తొమ్మిదిన్నరేండ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే ఓ సువర్ణ ›3వ పేజీలో

ఇంటర్ పరీక్షలకు 3 షెడ్యూళ్లు?

వచ్చే ఏడాది ఫిబ్రవరి 28, మార్చి 1, మార్చి 5 తేదీల నుంచి ఎగ్జామ్స్ ›10

ఇంటర్మీడియట్ బోర్డు ప్రతిపాదన.. సీఎం ఆమోదిస్తే షెడ్యూల్ ఖరారు

సైనిక్ ప్రవేశ పరీక్ష వచ్చే నెల 28కి వాయిదా

తప్పుల సవరణకు ఈనెల 24వరకు అవకాశం.. ఎన్టీఏ వెల్లడి ›10



హిజాబ్‌పై సిద్ధరామయ్య యూటర్న్

కర్ణాటకలో నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్టు శుక్రవారం ప్రకటన

తుది నిర్ణయం తీసుకోలేదని మరుసటి రోజే మాటమార్చిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ›7

• చలి చంపేస్తున్నది

రాష్ట్రంలో చలితీవ్రత పెరిగిపోయింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. ఏకంగా 6.6 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. ఇండ్లనుంచి బయటకు వెళ్లాలంటేనే జనం వణికిపోతున్నారు. ఉదయం మంచుకారణంగా రోడ్లపై వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తొమ్మిది తర్వాతే అందరూ రోడ్లపైకి వస్తున్నారు. ఈశాన్యం నుంచి బలమైన గాలులు వీస్తుండటంతోనే చలితీవ్రత పెరిగిపోతున్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లోని జూపార్క్‌లో చలికి వణుకుతున్న పులులకు హీటర్లతో సిబ్బంది వెచ్చదనాన్ని కల్పిస్తున్నారు.

భారత్ తీరంలో నౌకపై డ్రోన్ దాడి

అరేబియా సముద్రంలో ఘటన.. ఇజ్రాయెల్ వాణిజ్య నౌకలో మంటలు

20 మంది భారతీయ సిబ్బంది సురక్షితం.. అప్రమత్తమైన భారత కోస్ట్‌గార్డ్ అధికారులు

సాయం కోసం ఐసీజీఎస్ విక్రమ్ రంగంలోకి

క్రూడాయిల్‌తో సౌదీ అరేబియా పోర్టు నుంచి మంగళూరు వస్తున్న నౌక ›7